APTEL /25/A2478

# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 43 గుంటూరు, గురువారం 23-10-2025 పేజీలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## వైసీపీపై మంత్రి ఫైర్



**విజయవాడ, అక్టోబర్ 22 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫైర్ అయ్యారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. రూ.5వేల కోట్ల పనులకు రూ.500 కోట్ల పనులే చేశారన్నారు. పులివెందులలో మాత్రమే జగన్.. మెడికల్ కళాశాలను పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో 10 మెడికల్ కళాశాలలు పీపీపీ విధానంలో పూర్తి చేస్తామని ప్రకటించారు. జగన్ బెదిరింపులకు ఎవరూ తగ్గేది లేదన్నారు మంత్రి సత్యకుమార్. జగన్ తిరిగి అధికారంలోకి రావడం కల్ల అని ఎద్దేవా చేశారు. వైసీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పది మెడికల్ కళాశాలు పూర్తి అయితే 70 శాతం పేద విద్యార్థులకు వేలు జరుగుతుందన్నారు. యాజమాన్య హక్కులు, నిర్వహణ మొత్తం

2 లో



# యూఏఈ పర్యటనలో సీఎం

## పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

**ఇంటర్నెట్ డెస్క్ అక్టోబర్ 22 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** యూఏఈ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు తొలి రోజున ఉత్సాహంగా పారిశ్రామికవేత్తలతో భేటీల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు. ఇందుకు పలు కంపెనీల ప్రతినిధులు ఆసక్తి చూపించారు. చంద్రబాబుతో ఉన్న అను బంధాన్ని, గతాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. విశాఖలో పర్యటిం చేందుకు వివిధ సంస్థల ప్రతినిధు లు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ముఖాముఖీ భేటీల్లో గూగుల్ పెట్టుబడుల పైనా చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటనకు, పెట్టుబడులకు పెట్టేందుకు కంపెనీలు ఆసక్తిని ప్రదర్శించాయి ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ ఛైర్మన్ రమేష్ ఎస్ రామకృష్ణన్, బుర్జిల్ హెల్త్ కేర్ హెూల్డింగ్స్ ఛైర్మన్ షంషీర్ వయాలిల్‌తో ముఖ్యమంత్రి వరుస సమావేశాలు నిర్వహించారు. దుగరాజపట్నం పోర్టులో షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ట్రాన్స్ వరల్డ్ గ్రూప్‌ను చంద్రబాబు కోరారు. ఇందుకు సంస్థ ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు. ఏపీకి సుదీర్ఘ తీర ప్రాంతం ఉందని, లాజిస్టిక్స్ వ్యయం తగ్గించాలనే ఆలోచనతో ఉన్నామని సీఎం ఈ సంద ర్భంగా వివరించారు. రాష్ట్రంలో త్వరలో మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులు అందుబాటులోకి రానున్నాయని చంద్రబాబు తెలిపారు. రైల్వే స్టేషన్లు, పోర్టులు, ఎయిర్ పోర్టుల మధ్య కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు రూపొందించుకుంటున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య రంగంలో పెట్టుబడుల పెట్టేందుకు బుర్జిల్ హెల్త్ కేర్ హెూల్డింగ్స్ ఆసక్తి ప్రదర్శించింది. తిరుపతిలో స్పెషల్ క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి ముందుకొచ్చింది. ఇక రాష్ట్రంలో వైద్య రంగంలో ప్రివెంటివ్-క్యూరేటీవ్ విధానాన్ని అవలంబిస్తున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే హెల్త్ కార్డుల డిజిటలీకరణను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని వివరించారు. బుర్జిల్ హెల్త్ కేర్ హెూల్డిం గ్స్ సంస్థకు వైద్య రంగ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్‌లో సుదీర్ఘ అనుభవం ఉంది. అబుదాబిలో అతి పెద్ద క్యాన్సర్ ఆస్పత్రిని నిర్వహిస్తోంది. ఇక దుబాయ్ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం బ్రేక్ లేకుండా వరుసగా మీటింగ్‌లకు హాజరయ్యారు.

## బాలికపై దారుణం..



**కాకినాడ,అక్టోబర్ 22 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** తుని బాలికల గురుకుల పాఠశాలలో దారుణం జరిగింది. ఎనిమిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్ప డ్డాడు ఓ కామాంధుడు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. బాలికకు మాయ మాటలు చెప్పి స్కూల్ నుంచి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన నింది తుడు.. ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. విషయం తెలిసిన బాలిక బంధువులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నారాయణరావు అనే వ్యక్తి.. తరచూ గురుకుల పాఠశాలకు వెళ్లి బాలి క బంధువును అని చెప్పి ఆమెను తీసు కెళ్లేవాడని తెలుస్తోంది. నిన్న (మంగ ళవారం) కూడా గురుకుల పాఠశా లకు వచ్చిన నారాయణ... బాలికను ఎవరూ లేని ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఆపై బాలికపై అత్యాచారం చేసేందుకు యత్ని ంచాడు. స్థానికులు గమనించి నిలదీయగా అక్కడి నుంచి పరారయ్యాడు నిందితుడు.

2 లో

## 12 గంటల్లోపు వాయుగుండం.. హెూంమంత్రి కీలక ఆదేశాలు



**అమరావతి, 22 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం రాబోయే 12 గంటల్లోపు వాయుగుండంగా బలపడనున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. వాయుగుండం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాల వైపు కదులుతూ ఆ తదుపరి 12 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో అతిభారీ వర్షాల నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో హెూంమంత్రి అనిత ఈరోజు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. బలమైన ఈదురుగా లులు వీచే అవకాశం ఉందని.. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని హెూంమంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని అధికారులకు తెలియజేశారు. సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హెూంమంత్రి అనిత వినతి చేశారు. అధికారులు సిద్ధంగా ఉండండి: మంత్రి అనగానిమరోవైపు.. ఏపీకి వాయుగుండం ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులను రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్ర సాద్ అప్రమత్తం చేశారు. దక్షిణ కోస్తా జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో రెవెన్యూ

2 లో

## ప్రసూతి సమయంలో వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**విజయవాడ, అక్టోబర్ 22 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్న తరు ణంలో ప్రసూతి సమయంలో అందించే సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు ఇందుకు సంబంధించిన సేవలపై అనుభవజ్ఞులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్నం విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కాకినాడ జిల్లా కలెక్టర్, పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ తో పవన్ కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలుకి చెందిన దొండపాటి శ్రీదుర్గ.. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డను ప్రసవించిన అనంతరం అపస్మారక స్థితికి చేరుకోవడం, కాకినాడ ఆసుపత్రికి తరలించగా మృతిచెందారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.ప్రసూతి సమయంలో వైద్య సేవల విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యంగా ఉండకూడదని, అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గర్భిణులకు వైద్యం నుంచి ప్రసవం వరకూ, అనంతర వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సక్రమంగా అందాలని చెప్పారు. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలి విధి నిర్వహణ తీరు, ఇతర సిబ్బంది వ్యవహారంపై విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. పిఠాపురం ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, నియోజకవర్గంలో వైద్యం అందించే విధానం అందరికీ ఒక మోడల్ గా నిలవాలని.. ఆ దిశగా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లాలో మెటర్నల్ డెత్ ఆడిట్ నిర్వహణ గురించి కూడా ఈ సందర్భం గా పవన్ ఆరా తీశారు. ప్రసూతి మరణా లు సీరియస్‌గా తీసుకోవలసిన అంశమ నీ, ఇలాంటి మరణాలు సంభవిం చినప్పు డు తక్షణమే నిపుణులైన వైద్యుల బృందం తో సమగ్రంగా విచారణ చేసి కారణాలను నమోదు చేయాలని పేర్కొ న్నారు. శ్రీదుర్గ ప్రసూతి మరణంపై, పుట్టిన బిడ్డ ఆరోగ్య స్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.జిల్లాలోని కొన్ని ఆసుప త్రులపై వైద్యులు, ఇతర సిబ్బంది తమ విశ్వాసాల ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నా రనే ఫిర్యాదులు వస్తున్నాయన్న విషయాన్ని ప్రస్తావించిన పవన్ కల్యా ణ్.. ప్రభుత్వ ఆసుపత్రులను వ్యక్తిగత విశ్వా సాల ప్రచారానికి వేదికలుగా చేయకూ డదన్నా రు. పిఠాపురం నియోజ కవర్గం చేబ్రో లుకి చెందిన శ్రీదుర్గ మరణ ంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలియ చేశారు. ఈ కాన్ఫరె న్స్ లో శాసన మండలి విప్ పిడు గు హరిప్ర సాద్, పంచా యతీరాజ్ కమిషన ర్ కృష్ణ తేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర పాల్గొన్నారు.

## యోగి ఆదిత్యనాథ్ హెచ్చరిక

**గోరఖ్‌పూర్:** దేశానికి పొలిటికల్ ఇస్లామ్ పెను ప్రమాదమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హెచ్చరించారు. ఈ ముప్పుతో మన పూర్వీకులు పోరాడారని అన్నారు. అయితే దాని గురించి అంతగా చర్చ జరగలేదని చెప్పుకొచ్చారు. చరిత్రలో బ్రిటిష్, ఫ్రెంచ్ వలసదారుల ప్రస్తావన ఉన్నప్పటికీ పొలిటికల్ ఇస్లామ్‌పై ప్రస్తావన చాలా తక్కువని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరుగుతున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల్లో సీఎం బుధవారం నాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్, గురు గోవింద్ సింగ్, మహారాణా ప్రతాప్, మహారాణా సంగా వంటి వీరులు పొలిటికల్ ఇస్లామ్‌పై కీలక పోరాటం సాగించారని గుర్తు చేశారు.

2 లో

## నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో హాట్ టాపిక్ గా మారిన నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న అద్దేపల్లి జనార్దన్, జగన్ మోహన్ ను ఎక్సైజ్ పోలీసుల కస్టడీకి ఇస్తూ ఎన్టీఆర్ జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబరు 24 నుంచి అక్టోబరు 30 వరకు ఏడు రోజులపాటు నిందితులను పోలీస్ కస్టడీకి ఇస్తూ జిల్లా కోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఏ-1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ ను ఈనెల 24న అదుపులోకి తీసుకుని 30న తిరిగి జైలు అధికారులకు అప్పగించనున్నారు. కాగా, ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైల్లో అద్దేపల్లి జనార్దన్ ఉన్నాడు. అలాగే విజయవాడ జైల్లో ఉన్న ఏ-2 జగన్ మోహన్ ను కూడా పోలీసులు విచారించనున్నారు. అతడినీ ఈనెల 24 నుంచి 30 వరకు ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు.

# వైసీపీపై మంత్రి ఫైర్

ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేడు పీపీపీ విధానంలో తాము నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేయకుండా గాడిదలు కాశారా? అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఉద్దానం విషయంలోనూ రాద్ధాంతం చేస్తున్నారని.. ఇలా చేస్తే 11 సీట్లు కూడా ఈసారి రావన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించారని జగన్ కక్ష కట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగకుండా అడ్డు పడుతున్నారన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని.. వాళ్లకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై చర్చిస్తున్నామని.. అన్నీ సర్దుకుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# బాలికపై దారుణం..

విషయం తెలిసిన బాలిక తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. నిందితు డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 12 గంటల్లోపు వాయుగుండం..

## హోంమంత్రి కీలక ఆదేశాలు

అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మత్స్యకారులు ఎవ్వరూ చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడెక్కడ వాగులు పొంగుతాయో అక్కడి ప్రజలను హెచ్చరించాలని ఆదేశాలు జారీ చేశారు. చెట్లు విరిగిపడే చోట ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా అధికారులంతా సహాయక చర్యల్లో పాల్గొనాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

# యోగి ఆదిత్యనాథ్ హెచ్చరిక

అయితే ఆ కోణాన్ని చరిత్ర పెద్దగా పట్టించుకోలేదన్నారు. పొలిటికల్ ఇస్లామ్ ద్వారా దేశాన్ని విడగొట్టేందుకు చంగూర్ బాబా వంటి శక్తులను ఉపయోగించుకుంటారని, అలాంటి శక్తుల నుంచి రక్షించేందుకు సమాజాన్ని ఏకం చేసే కృషిని ఆర్ఎస్ఎస్ కొనసాగిస్తోందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సాగిస్తున్న ప్రయత్నాలు ప్రశంసార్హమని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు.మతమార్పిడులకు సిద్ధపడే వారికి కులం ఆధారంగా చాంగూర్ బాబా డబ్బులు ఆఫర్ చేసేవారని ఆదిత్యనాథ్ తెలిపారు. 'ఈ డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఆ విషయం మీకు కూడా తెలియదు. ఎక్కడో విదేశాల నుంచి ఆ సొమ్ములు రావడం లేదు. మీ నుంచే వస్తున్నాయి. మీరు ఏదైనా వస్తువులు కొన్నప్పుడు దానిపై హలాల్ సర్టిఫికేషన్ ఉందా అనేది ముందుగా చూడండి. హలాల్ సర్టిఫికేషన్‌ను మేము ఉత్తరప్రదేశ్‌లో బ్యాన్ చేశాం. ఆశ్చర్యం ఏమిటంటే హలాల్ సర్టిఫికేషన్ ఉన్న వస్తువుల్లో సబ్బులు, దుస్తులు, అగ్గిపెట్టెలు కూడా ఉన్నాయి' అని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. కేంద్రం నుంచి కానీ.. రాష్ట్రం నుంచి కానీ ఎలాంటి అనుమతి తీసుకోకుండా హలాల్ సర్టిఫికేషన్ పేరుతో రూ.25,000 కోట్లు పోగు చేశారని, ఈ సొమ్మంతా ఉగ్రవాదం, లవ్ జిహాద్, మతమార్పిడులకు ఖర్చు చేస్తుంటారని యోగి వివరించారు. ఆ కారణంగా హలాల్ సర్టిఫికేషన్‌కు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్ నుంచే పెద్దఎత్తున ప్రచారం మొదలుపెట్టామని చెప్పారు. ఏదైనా వస్తువు కొనేటప్పుడు ఎవరు తయారు చేశారో చూసుకోవాలని కోరారు. చాంగూర్ అలియాస్ జలాలుద్దీన్ ఒక ఉదాహరణ మాత్రమేనని, అలాంటి జలాలుద్దీన్‌లు మీ చుట్టూనే ఉంటారని, వాళ్లపై ఒక కన్నువేసి ఉండాలని ప్రజలకు సూచించారు.హలాల్ సర్టిఫైడ్ ప్రోడెక్ట్ అనేది ఇస్లామిక్ చట్టానికి లోబడి అందించే వస్తువు, సేవల కిందకు వస్తుంది. తద్వారా వచ్చే సొమ్ములను ముస్లింలకే ఉపయోగించాలి. ఇండియాలో హలాల్ సర్టిఫికేట్‌ను థర్డ్ పార్టీ సంస్థలు చేస్తున్నాయే కానీ, తప్పనిసరి కాదు.




వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఆనుమల్లిపేట దేశాయిపేట సచివాలయం-2లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సచివాలయంలో సెక్రటరీ ప్రసాద్ మాత్రమే విధులకు హాజరై అందుబాటులో ఉన్నారు. మిగతా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు అవసరమైన సేవలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
గ్రామ ప్రజలు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఏమనుకుంటున్నావు... నేను డిపార్ట్మెంట్?

**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న జాతీయ రహదారి వెంబడి పెట్రోల్ బంకు లో ఏ ఆర్ కానిస్టేబుల్ గోపి బుధవారం తెల్లవారుజామున వీరంగం సృష్టించాడు. పెట్రోల్ బంకులో ఉన్న సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి, బూతులు తిడుతూ అతనిపై చేయి చేసుకున్నాడు. ఈ సంఘటన అంతా సిసి ఫుటేజ్ లో సోషల్ మాధ్యమాలలో వైరల్ అయింది. పైపెచ్చు నేను ఎవరనుకుంటున్నావు డిపార్ట్మెంట్ అంటూ బడయించాడు. ఈ సంఘటనతో పెట్రోల్ కొట్టించుకోవడానికి వచ్చిన పలువురు ప్రజలు అవాక్కయ్యారు. ఇదేంటి రా నాయనా పోలీసులలో కూడా ఇలాంటివారు ఉంటారా అని ముక్కున వేలుసుకున్నారు. అయితే మద్యం మత్తులో పెట్రోల్ కొట్టించుకున్న తర్వాత సిబ్బంది డబ్బులు అడిగినందుకు నన్నే డబ్బులు అడుగుతావా అంటూ ఆ కానిస్టేబుల్ వాదలాటకు దిగి అతనిపై చేయి చేసుకున్నాడని అక్కడ ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు. స్వయంగా ఎస్పీ చొరవ తీసుకొని ఇలాంటి కానిస్టేబుల్ కు తగిన గుణపాఠం చెప్పి అతనిపై




చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఏ కానిస్టేబుల్ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కఠినంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు. మరి ఇప్పుడు కొత్తగా వచ్చిన ఎస్పీ ఎలాంటి చర్యలు తీసుకుంటాడు అనేది వేచి చూడవలసి ఉంది.

# గుంటూరు ఏస్పీ గారిని కలిసిన శాసన సభ్యులు కన్నా గారు



గుంటూరు పట్టణం జిల్లా పోలీస్ కార్యాలయం నందు . గుంటూరు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వకుల్ జిందాల్ గారిని కార్యాలయంలో



మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన .సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మరియు గుంటూరు నగర మాజీ మేయర్ శ్రీ కన్నా నాగరాజు గారు

# రైతులకు మెరుగైన సేవలు అందించండి జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామంలో దుద్దుల సంసోను పత్తి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, చిగురుపాడు సర్పంచ్ అచ్చంపేట టిడిపి నాయకులు గంధం కోటేశ్వరరావు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జగ్గారావు మాట్లాడుతూ ఇటీవల వర్ష ప్రభావం ఉన్న పంట పొలాల్లో మండల వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పంట పొలాల్లోకి వెళ్లి పరిశీలన చేసి రైతులకు వెన్నుదన్నుగా ఉండి నష్ట పోయిన



పంటను గుర్తించి రైతులను ఆదుకోవాలని కోరారు,వారికి తగు సూచనలు చేశారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో నియోజకవర్గంలో అన్ని సొసైటీలకు మరియు రైతు సేవ కేంద్రలకు యూరియా సరఫరా చేస్తున్నట్లు ఆశీర్వాదం అన్నారు. ఇంకా గ్రామాల్లో యూరియా కావాల్సిన రైతులకు కొరత లేకుండా అందించటమే ప్రభుత్వ ధ్యేయమని దండం కోటేశ్వరరావు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, నల్ల మేకల వెంకయ్య, ఎనుముల నాగరాజు, దుద్దుల సంసోను అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా కోటి సంతకాల సేకరణ

**కారంపూడి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం.**

**క్రైం కౌంటర్ కారంపూడి రిపోర్టర్ దివాకర్** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహనరెడ్డి పిలుపు మేరకు, పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి లోని బుధవారం ఆదినారాయణ కాలనీలో "కోటి సంతకాల కార్యక్రమం "జరిగింది. ఈ సందర్భంగా కారంపూడి వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు అప్పగిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఎర్ర గురువారెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి బసివిరెడ్డి, రాష్ట్ర యస్టి సెల్ కార్యదర్శి రామావత్ జాన్ పాల్ నాయక్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి నాగిరెడ్డి, మాచర్ల నియోజకవర్గం మేధావులు సంఘము అధ్యక్షులు జడ్డా కోటిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి చింతలచెరువు పుల్లారెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కోమెరా అంకారావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు కోట శివారెడ్డి, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షైక్ చిన్ని, మండల యస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి ఎరువా కాశయ్య, మండల యస్ సి సెల్ కార్యదర్శి నాగేశ్వరావు, బత్తుల భైరగివర్మ, గోగుల ప్రసాద్, మండల ఐ.టి విభాగం అధ్యక్షులు బంకా



ఎర్రా, మండల మేధావుల సంఘము అధ్యక్షులు నాగరాజు, వల్లెపు గోవిందరాజు మరియు తదితరులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

- నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ
- మిగిలిన నల్ల బర్లీ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని వినతి
- నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కృషి పట్ల ఎమ్మెల్యేకి అభినందనలు
- సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు
- పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరికి హామీ
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బేటీ అయ్యారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో ప్రజలు,రైతుల అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో అభివృద్ధి పనులు చేస్తున్న తీరు పట్ల సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరికి అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రతిపాదనలను ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా బర్లీ పొగాకు రైతులను ఆదుకునే చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.దేశ చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా కష్టాల్లో ఉన్న నల్లబర్లీ పొగాకు రైతులకు భరోసా కల్పిస్తూ, ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు.ఇంకా రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు, ఆ మొత్తాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడును కోరారు.చీరాల నుంచి మోటుపల్లి వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ రహదారి పూర్తయితే తీరప్రాంత పర్యాటకాభివృద్ధికి, మత్స్యకారుల రవాణాకు, వ్యాపారానికి ఊతమిస్తుందని తెలిపారు. మార్టూరు మండలంలోని కొలలపూడి, వలపర్ల, బొల్లాపల్లి గ్రామాలు, చిన్నగంజాం మండలంలోని కడవకుదురు, రాజు బంగారు పాలెం, ఇంకొల్లు మండలంలోని కొణికి గ్రామాల్లో 33 కెవి సబ్ స్టేషన్లు నిర్మించాలని అభ్యర్థించారు. విద్యుత్ సరఫరా సమస్యలు అధికంగా ఉన్న ఈ ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు ఏర్పడితే గ్రామీణ విద్యుత్ స్థిరత్వం పెరుగుతుందని ఆయన వివరించారు.ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు మండల కేంద్రాల్లో ఆటో నగర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సీఎం చంద్రబాబును కోరారు. యువత ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడి ఉన్నందున పరిశ్రమల అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. అలాగే మార్టూరు యద్దనపూడి మండలాలను మార్టూరు సర్కిల్ పరిధిలోకి, ఇంకొల్లు చిన్నగంజాం మండలాలను ఇంకొల్లు సర్కిల్ పరిధిలోకి, పర్చూరు, కారంచేడు పోలీస్ స్టేషన్లను కలిపి పర్చూరు సర్కిల్ గా ఏర్పాటు చేయాలని సూచించారు.పర్చూరు నియోజకవర్గ పరిధిలో బకింగ్‌హామ్ కాలువను అంతర్గత జలమార్గంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రవాణా, పర్యాటకం, నీటిపారుదల రంగాలకు పెద్ద ఊతమవుతుందని తెలిపారు. మార్టూరు మండలం నాగరాజుపల్లిలోని ఏపీఐఐసీ పార్క్ సమీపంలో చెరువును అభివృద్ధి చేసి ఎంఎస్ఎంఈ పార్క్ కు అనుసంధానించాలని కోరారు. మార్టూరు మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన అభ్యర్థించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని మూడు మండలాలు బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో, మరో మూడు మండలాలు చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నందున పరిపాలనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 11 పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సీఎంను కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం కమ్యూనిటీ హాల్స్, అంబేద్కర్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఆరు మండల కేంద్రాల్లో అంబేద్కర్ భవనాలు నిర్మిస్తే సామాజిక సమతా వేదికలుగా అవి ఉపయోగపడతాయని అన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు గుంటూరు ఛానల్ పొడిగింపుకు 51 ఎకరాల భూసేకరణ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రావెల్ రోడ్ల నిర్వహణ లేకపోవడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రావెల్ రోడ్ల మరమ్మత్తులకు తక్షణ నిధులు విడుదల చేయాలని కోరారు.నియోజకవర్గంలో సుమారు 5000 వేల ఎకరాల ఇనాం, ఎస్టేట్ ల్యాండ్స్ సమస్య అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమస్య పరిష్కారానికి అడుగులు పడ్డాయని, సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. పర్చూరు, మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని, మార్టూరు మండలంలోని వలపర్ల, చిన్నగంజాం మండలంలోని పెద్దగంజం, మోటుపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ముస్లిం మైనారిటీ వర్గాల కోసం షాదీ ఖానాలు, ఈద్గాలు, బరియల్ గ్రౌండ్స్ కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మార్టూరు మండల పరిధిలోని రాజుపాలెం డొంక నుంచి జయంతినగర్ చర్చి వరకు సుమారు 3 కిలోమీటర్ల రహదారి, మార్టూరు–కొణిదేన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పర్చూరు నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైందని, వరద కాలువలు సరిగా లేకపోవడం వల్ల తుఫానులు, వర్షాకాలంలో పంటలు నీటమునుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. సుమారు 40 కిలోమీటర్ల డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికరించి రైతాంగానికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే ఏలూరి సూచించిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.


# మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల శారద పైన అవిశ్వాస తీర్మానానికి మద్దతిచ్చిన వైసీపీ ఎంపీటీసీ నేతలు



**క్రైం కౌంటర్ కారంపూడి రిపోర్టర్ దివాకర్** కారంపూడి మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల శారద పైన అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికిన ఎంపీటీసీ సభ్యులను టీడీపీ నేతలు అభినందించారు. బుధవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రజలకు,ఎంపీటీసీ సభ్యులకు అందుబాటులో లేకుండా మండల పరిషత్ కార్యాలయానికి రాకుండా అభివృద్ధిని కుంటుపరిచిన మేకల శారద పైన టీడీపీ ఎంపీటీసీ బోల్నేడి కనకదుర్గ శ్రీనివాసరావు సహచర ఎంపీటీసీ సభ్యుల తో కలిసి ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా మొత్తం పదకొండు మంది ఎంపీటీసీ లు నిలవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.రాబోయే రోజుల్లో అందరం కలిసి మండల అభివృద్ధికి కృషి చేద్దామని కోరారు.అవిశ్వాసానికి మద్దతు పలికిన ఎంపీటీసీ లు వేముల పద్మ లింగయ్య,ఆరీఫ్,అమృతలక్ష్మి,డేవిడ్ , కూనిరెడ్డి సైదారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య,మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, బోల్నేడి శ్రీనివాసరావు,ఉన్నం లక్ష్మీనారాయణ,మునుగోటి సత్యం,చప్పిడి రాము,బొమ్మిన శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు నాగారపు రామకృష్ణ, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ,కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తమ కుల దైవం భర్మాస్వామికి దీపావళి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ వాసులు





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం కాకిరాల గ్రామ శివారులో నిర్మించిన శ్రీ భర్మా వేంకటేశ్వరస్వామి వారి దేవాలయానికి దాదాపు ఐదు వందల సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నల్గొండ జిల్లా చందంపేట మండలం సుద్దబావి తండాకు శ్రీ తులసిసాధ్ అనే మహా భక్తుడు చే తులసిసాధ్ మహారాజ్ వారసులు ఏడో తరానికి చెందిన వాంకునావోత్ బిక్కు భావోజీ (పూజారి )చే దీపావళి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ పూజలు పూర్తిగా గిరిజన సంప్రదాయం ప్రకారం నిర్వహించడం ఆనవాయితిగా వస్తుంది. మొదటి రోజు భర్మా స్వామి కి పూజలు నిర్వహించి మరుసటి రోజు ముత్యాలమ్మ పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించి తిరిగి తమ ఊరికి ప్రయాణం చేసి వెళతారు ఈ సందర్భంగా ఆలయ పూజారి భిక్కు భావోజి మాట్లాడుతు తమ కుల దైవం భర్మాస్వామి వారికి దీపావళికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితి అని మూడు సంవత్సరాలకొకసారి మూడు రోజులు ఇక్కడ పెద్ద పూజ చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో భక్తులు విరిగా పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

ఏలూరు అర్బన్, అక్టోబరు 22 పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఆదేశించారు. స్థానిక సుబ్బమ్మదేవి మునిసిపల్ హైస్కూలులో ఏలూరు డివిజన్‌లోని 11 మండలాల ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతోకూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు. డిసెంబరులో టీచర్లందరూ ఒకేసారి సీఎల్స్ ఉపయోగించుకునేందుకు అనుమతించబోమని, ఆ మేరకు క్యాజువల్ లీవులను పెట్టుకునేందుకు మార్గదర్శకాలను పాటించేలా హెచ్‌ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల రోజువారీ హాజరుపై సమీక్షించారు. విద్యార్థి సమగ్ర విద్యా సమాచారాన్ని అందజేసేందుకు ఉద్దేశించిన అపార్ ఐడీల నమోదు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలవారీగా ఉపాధ్యాయుల శాంక్షన్డ్ పోస్టులు, వర్కింగ్, వెకెన్సీల వివరాలను సేకరించారు. డీవైఈవో రవీంద్రభారతి, సమగ్రశిక్ష జిల్లా ఏపీసీ పంకజ్‌కుమార్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆశ, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటప్పయ్య, హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళీకృష్ణ, రవీంద్ర, సమగ్రశిక్ష ఏఎంవో రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిపుత్రులకు దారి కష్టాలు!

## నిలిచిన ఆర్టీసీ బస్సు సేవలు

## మరమ్మతులు చేయించాలని వేడుకోలు



సీతంపేట రూరల్, అక్టోబరు 22 సీతంపేట మన్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏజెన్సీ రహదారులు ఛిద్రమయ్యాయి. దారి పొడవునా భారీ గుంతలు ఏర్పడడంతో మన్యం వాసులకు రహదారి కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఉపాధి హామీ పథకం ద్వారా గిరిశిఖర గ్రామాలకు నిర్మిస్తున్న రహదారులు సైతం కుండపోత వర్షాలకు కొట్టుకుపోయాయి. ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలకు అరకొరగా సేవలందిస్తున్న ఆర్టీసీ సైతం పాడైన రహదారుల్లో సర్వీసులను నిలిపివేసింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో గిరిజనులు ప్రైవేట్ వాహనాలపై ఆధా రపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. మరోవైపు ఘాట్‌రోడ్లు సరిగా లేకపోవడంతో ఆటోలు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. మరికొందరు క్షతగాత్రులై ఆసుపత్రి పాలవుతున్నారు.

దెబ్బతిన్న రహదారులు ఇవీ..


ఏజెన్సీలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా పూతికవలస నుంచి తుంబలి, బొమ్మిక–కడగండి, కడగండి–గుడ్డిమీదగూడ వయా కోడిశ జంక్షన్, సామరెల్లి–అంటికొండ పెద్దగూడ రహదారులు ఛిద్రమయ్యాయి. కారెంకొత్తగూడ– వంబరెల్లి, రశూల్‌పేట– ఎగవదారబ, తొత్తడి –పొంజాడ, కొండాడ –పెద్దగూడ, ముత్యాలు సెంటర్–కోతాం, చిన్నబగ్గ సెంటర్–మోహనకాలనీకు వెళ్లే రహదారులు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి. దీంతో 108 వాహనం కూడా ఆయా గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రవాణా సౌకర్యం లేకపోవడంతో మన్యం వాసులు అటవీ ఉత్పత్తులను వారపు సంతలకు తరలించలేని పరిస్థితి నెలకొంది. విద్య, వైద్యానికి కూడా అవస్థలు తప్పడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో పాడైన రహదారులను ఆర్అండ్‌బీ , పీఆర్, టీడబ్ల్యూ ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతులు చేయించి దారి కష్టాలను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.

ఆర్టీసీ సర్వీసులు లేక..– పాలకొండ–కోతాం వరకు ఎన్నో ఏళ్ల నుంచి బస్సు సర్వీసు నడుస్తోంది. అయతే కోడిశ– కోతాం వెళ్లే రహదారి పూర్తిగా పాడవడంతో కొన్ని నెలలుగా ఆ మార్గంలో బస్సు సర్వీసును నిలిపివేశారు. దీంతో గిరిజన గ్రామాల ప్రజలు రవాణా సేవల కోసం అష్టకష్టాలు పడుతున్నారు. కోతాం బస్సు సర్వీసు పునరుద్ధరించాలని గిరిజనులు ఎన్నిసార్లు ఆర్టీసీ అధికారులు విన్నవిం చుకున్న ప్రయోజనం లేకుండా పోయింది. ఆరు నెలల కిందట పాలకొండ–శంభాం ఆర్టీసీ బస్సును కూడా నిలిపివేశారు.

– సామరెల్లి–అంటికొండ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో ఇటీవల కాలంలో పాలకొండ–అంటికొండ ఆర్టీసీ బస్సు సర్వీసును రద్దుచేశారు. దీంతో ఆ ప్రాంతానికి చెందిన అచ్చెబ, అంటికొండ,పెద్దగూడ గ్రామాలకు చెందిన గిరిజనులు సుమారు 5కిలోమీటర్ల మేర శ్రమదానం చేసి గుంతలను పూడ్చారు. దీంతో ఆర్టీసి బస్సు సేవలు ఆమార్గంలో పునరుద్ధరించారు.

ఆర్అండ్‌బీ డీఈ ఏమన్నారంటే ...‘ సీతంపేట ఏజెన్సీలో తమ పరిధిలో ఉన్న కోడిశ–కడగండి వయా ఓంద్రుజోల, కడగండి – బొమ్మిక రహదారుల నిర్మాణానికి గాను రూ.3.45కోట్లు మంజూరయ్యాయి. త్వరలో ఈ రహదారి పనులు ప్రారంభమవుతాయి.’ అని ఆర్అండ్‌బీ డీఈ జగన్నా?థరావు తెలిపారు.

# సినిమా



## రేణూ దేశాయ్ నిజంగానే సన్యాసం తీసుకుంటుందా?

ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటోంది నటి రేణూ దేశాయ్. సామాజిక సేవా కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటోంది. అయితే ఇటీవల ఆమె చేసిన కొన్ని కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. తనకు ఆధ్యాత్మిక భావం ఎక్కువని, సన్యాసం తీసుకుంటానని వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా వైరలయ్యాయి. సోషల్ మీడియాలోనూ, మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ రేణూ కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. అయితే తాజాగా రేణూ దేశాయ్ తన సోషల్ మీడియా ఖాతాలో మరో వీడియోను పోస్ట్ చేసింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సన్యాసం తీసుకుంటానంటూ తాను చేసిన కామెంట్స్‌పై మరోసారి స్పందించింది. ' ఇలాంటి వీడియో ఒకటి చేయాల్సి వస్తుందని నేను అనుకోలేదు. ఇటీవల దీపావళి ఇంటర్వ్యూలో ఒక యాంకర్ నెక్ట్స్ ఏంటి అని అడిగింది. దానికి నేను సరదాగా సన్యాసం తీసుకుంటా అని ఆన్సరిచ్చాను. అంతే కానీ ఇప్పటికిప్పుడు సన్యాసం తీసుకుంటానని ఎక్కడా చెప్పలేదు. దీనిని ఇప్పుడు పెద్ద సెన్సేషన్ చేశారు. నా ఫ్రెండ్స్, బంధువులు కాల్ చేసి ఈ విషయం గురించి అడుగుతున్నారు. అసలు రేణూ దేశాయ్ కు ఏమైంది? బాగానే ఉందా? అని అడుగుతున్నారు. నాకు ఇద్దరు పిల్లలున్నారు. ఆద్య టెన్త్ క్లాస్ చదువుతోంది. అకీరాను కూడా సెటిల్ చేయాల్సి ఉంది. వారి బాధ్యత ఇప్పుడు నాపై ఉంది. ఇప్పుడైతే నేను సన్యాసం తీసుకోను. నా వయసు 55 నుంచి 60 వచ్చినప్పుడు ఆలోచిస్తాను. నాకిప్పుడు దేవుడి కంటే నా పిల్లలే ముఖ్యం' అని ఫుల్ క్లారిటీ ఇచ్చింది రేణూ దేశాయ్. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.కాగా 2023 లో రవితేజ నటించిన టైగర్ నాగేశ్వర రావు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది రేణూ దేశాయ్. అయితే దీని తర్వాత మరో సినిమాలో నటించలేదీ అందాల తార. అదే సమయంలో సామాజిక సేవా కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటోంది మహిళలు, చిన్నారులు, మూగజీవాల సమస్యల పట్ల తన గళాన్ని వినిపిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక స్వచ్ఛంద సేవా సంస్థ (%చీ+ూ%)ను కూడా ప్రారంభించింది.





## రోజుకు ఒక యాపిల్ తింటున్నారా..? శరీరంలో జరిగేది తెలిస్తే..

రోజుకో యాపిల్ తింటే డాక్టర్ తో పని ఉండదనేది మనం తరచూగా వింటూ ఉంటాం. కానీ, మీరు నిజంగా దీన్నీ ట్రై చేశారంటే ఆ అద్భుతాన్ని అనుభవిస్తారు. రోజుకో యాపిల్ తింటే శరీరంలో జరిగే మ్యాజిక్ లాంటి మార్పును మీరు గమనిస్తారు. యాపిల్ ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుచేస్తుంది. ఇది దీర్ఘకాలిక మలబద్ధక సమస్యను కూడా తగ్గిస్తుంది. యాపిల్‌లో విటమిన్ %జ% ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. యాపిల్ రెగ్యులర్‌గా తింటే రక్తపోటు కూడా అదుపులో ఉంచుతుంది. ప్రతిరోజూ యాపిల్ తినడం వల్ల మెరిసే చర్మం సొంతం చేసుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రోజుకో యాపిల్ తినటం వల్ల ఎలాంటి రోగాలు దూరం చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..యాపిల్ పండ్లలో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్‌గా పనిచేస్తుంది. అందువల్ల జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు సరిగ్గా ఉంటుంది. యాపిల్‌లో ఉండే ఫైటోకెమికల్స్ గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. అంతేకాదు ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను నివారిస్తుంది. యాపిల్‌లో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు కూడా పెరగరు.

యాపిల్ పండును రోజుకు ఒకటి తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాదు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. పొట్ట కొవ్వు కరుగుతుంది. డయాబెటిస్ రాకుండా యాపిల్ పండ్లు మనల్ని రక్షిస్తాయి. రోజుకు ఒక యాపిల్‌ను తినడం వల్ల జ్ఞాపకశక్తి సైతం పెరుగుతుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా ఉంటుంది.యాపిల్ పండ్లు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయే కఫాన్ని కరిగిస్తాయి. రోజుకో యాపిల్ తినడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. యాపిల్ పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే కళ్లలో శుక్లాలు అనే సమస్య రాకుండా చూసుకోవచ్చు.

దీంతోపాటు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రావు. అలాగే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.



## మీ గోళ్లు ఇలా మారుతున్నాయా? ఈ వ్యాధులకు సంకేతాలు..!

మీ గోళ్లలో ఏమి దాగి ఉందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? నిజానికి, వైద్యులు నాలుక నుండి అనేక వ్యాధులను గుర్తించగలిగినట్లే మీ గోళ్లు కూడా మీ ఆరోగ్యానికి అద్దం. లోపలి నుండి బలంగా, మెరుస్తూ ఉండే గోళ్లను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ వాటిలో ఏదైనా మార్పు లేదా బలహీనత ఉంటే అది అనేక వ్యాధులకు సంకేతం కావచ్చు. శరీరంలో పోషకాహార లోపం ఉన్న వెంటనే మొదటి ప్రభావం గోళ్లపై కనిపిస్తుంది. అవి విరగడం, పొట్టు తీయడం లేదా తెల్లటి మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. శరీర పోషకాహారం సరిగ్గా లేకపోతే మొదట అలాంటి సంకేతాలు కనిపిస్తాయని ఆయుర్వేదం, శాస్త్రం రెండూ నమ్ముతాయి.గోళ్ళపై వ్యాధుల సంకేతాలు:

1. పెళుసుగా ఉండే గోర్లు: హెల్త్‌లైన్ ప్రకారం, గోళ్ల సమస్యలలో అత్యంత సాధారణమైన వాటిలో ఒకటి పెళుసుగా ఉండే గోళ్లు. మీ గోళ్లు గరుకుగా, చీలిపోయినప్పుడు లేదా సులభంగా విరిగిపోయినప్పుడు అది పెళుసుగా ఉండే గోళ్లకు సంకేతం. దీనిని వైద్యపరంగా ఒనికోస్చిజియా అని పిలుస్తారు. ఈ పరిస్థితి సాధారణంగా గోళ్ల తడి, పొడి స్థితిలో పదేపదే మార్పుల వల్ల వస్తుంది. కొన్ని సందర్భాల్లో పెళుసుగా ఉండే గోళ్లు హైపోథైరాయిడిజం లేదా ఐరన్ లోపానికి సంకేతం కావచ్చు. దీనికి చికిత్స చేయడానికి మీరు ఆల్ఫా హైడ్రాక్సీ ఆమ్లాలు లేదా లానోలిన్ కలిగిన లోషన్లను ఉపయోగించవచ్చు. పాత్రలు కడుక్కోనేటప్పుడు లేదా నీటికి సంబంధించిన ఇతర పనులు చేసేటప్పుడు చేతి తొడుగులు ధరించడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

2. మృదువైన గోర్లు: మృదువైన గోర్లు సులభంగా విరిగిపోతాయి లేదా విరిగిపోయే ముందు వంగిపోతాయి. అధిక తేమకు గురికావడం లేదా రసాయనాలను అధికంగా ఉపయోగించడం వల్ల ఇది జరుగుతుంది. డిటర్జెంట్లు, క్లీనింగ్ ఏజెంట్లు, నెయిల్ ట్రీట్‌మెంట్లు, నెయిల్ పాలిష్ లేదా పాలిష్ రిమూవర్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల ఇది సంభవించవచ్చు. బి విటమిన్లు, కాల్షియం, ఐరన్, కొవ్వు ఆమ్లాల లోపాలు కారణం కావచ్చు. దీనిని నివారించడానికి మీ గోళ్లపై రసాయనాలను వాడటం మానేయండి. అదనంగా కాల్షియం, బి విటమిన్లు లేదా మల్టీవిటమిన్ సప్లిమెంట్లను తీసుకోవడం గురించి ఆలోచించండి.

## ఐసీసీ మహిళల ప్రపంచ కప్‌లో పాక్ ఘోర పరాభవం.. చర్యలకు సిద్ధమైన పీసీబీ

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయిన ఈ జట్టు ప్రదర్శనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దక్షిణాఫ్రికాతో జరిగిన ఆరవ మ్యాచ్‌లో కూడా పాకిస్తాన్ 150 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. దీనితో వారు సెమీఫైనల్ రేసు నుండి కూడా నిష్క్రమించారు. ఇప్పుడు జట్టు అక్టోబర్ 24న కొలంబోలో తమ చివరి మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఒక పెద్ద నిర్ణయం తీసుకుంది.పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు పనితీరును సమీక్షించడానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహసిన్ నఖ్వీ కఠినమైన వైఖరిని అవలంబించారు. టీం మేనేజ్ మెంట్ , వ్యూహాలను పరిశీలించాలని నఖ్వీ ఆదేశించారు, ఇందులో పెద్ద మార్పులు కూడా ఉండవచ్చు. స్పిన్ పరిస్థితులలో జట్టు మెరుగ్గా రాణిస్తుందని అంచనా వేసినప్పటికీ, ఆ అంచనాలను అందుకోలేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మహిళా విభాగం అధిపతి రఫియా హైదర్, ఈమె లాహోర్‌కు మాజీ డిప్యూటీ కమిషనర్, క్రికెట్ అనుభవం లేని అధికారి. పాకిస్తాన్ జట్టు ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడింది, అందులో 4 మ్యాచ్‌లలో ఓడిపోయింది, 2 మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. పాకిస్తాన్ ప్రారంభ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. అదేవిధంగా, భారత్ వారిని 88 పరుగుల తేడాతో ఓడించింది. దీని తర్వాత పాకిస్తాన్ ఆస్ట్రేలియా చేతిలో 107 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఆపై ఇంగ్లాండ్?తో జరిగిన మ్యాచ్ వర్షంలో కొట్టుకుపోయింది, అయితే, ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌కు గెలిచే గొప్ప అవకాశం ఉంది. వారు మ్యాచ్‌లో చాలా ముందున్నారు. ఇంగ్లాండ్ తర్వాత న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయ్యింది, ఆపై దక్షిణాఫ్రికా వారిని ఓడించి సెమీఫైనల్ రేసు నుండి బయట పడేసింది.పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావేరియా ఖాన్ కూడా జట్టు బ్యాటింగ్‌ను విమర్శించారు. జావేరియా మాట్లాడుతూ.. 'బ్యాట్స్‌మెన్ రాణించలేకపోయారు, కానీ బౌలర్లు ఆస్ట్రేలియా, భారత్, ఇంగ్లాండ్‌లను కూడా కష్ట పరిస్థితుల్లోకి నెట్టగలిగారు కానీ పని పూర్తి చేయలేకపోయారు. బంగ్లాదేశ్‌తో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో ఓటమి కారణంగా ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిందని నేను భావిస్తున్నాను' అని అన్నారు.



## ఆసియా కప్ ట్రోఫీ వివాదంలో బీసీసీఐ కీలక అడుగు..

ఆసియా కప్ ట్రోఫీ వివాదం ఎప్పుడు పరిష్కారమవుతుందో చెప్పడం కష్టమే. ఎందుకంటే మీడియా నివేదికల ప్రకారం బీసీసీఐ మొహసిన్ నఖ్వీ డిమాండ్‌ను తిరస్కరించింది. ఏసీసీ, పీసీబీ చైర్మన్ మొహసిన్ నఖ్వీ మాట్లాడుతూ.. బీసీసీఐ లేదా టీమిండియాకు చెందిన ఏ ఆటగాడైనా దుబాయ్?లో ఏసీసీ అధ్యక్షుడి చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవచ్చని అన్నారు. అయితే టీమిండియా ఇప్పటికే నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించింది.ఇండియా టుడే వర్గాల ప్రకారం.. బీసీసీఐ ఒక అంతర్గత వ్యక్తి ద్వారా తెలిపిన సమాచారం మేరకు.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ మొహసిన్ నఖ్వీ మొండితనాన్ని చూసిన తర్వాత భారత క్రికెట్ నియంత్రణ మండలి ఈ సమస్యను ఐసీసీ సమావేశంలో లేవనెత్తనుంది. భారత బోర్డు మొహసిన్ నఖ్వీ సలహాను అంగీకరించదని ఆ వర్గాలు తెలిపాయి. ఐసీసీ సమావేశం సెప్టెంబర్ 4-7 వరకు దుబాయ్‌లో జరగనుంది.

దీనికి ముందు సెప్టెంబర్ 30న ఏసీసీ సమావేశం జరిగింది. ఇందులో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మొహసిన్ నఖ్వీ చర్యపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆసియా కప్ ట్రోఫీ ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, దాని అసలు హక్కుదారు టీమిండియానే అని రాజీవ్ శుక్లా అన్నారు.ఇటీవల బీసీసీఐ మొహసిన్ నఖ్వీకి ఈ-మెయిల్ ద్వారా టీమిండియాకు ట్రోఫీని అందజేయాలని అభ్యర్థించింది. దీనిపై భారత బోర్డు కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా మాట్లాడుతూ, నఖ్వీ దీనిపై ఎలాంటి స్పందన ఇవ్వకపోతే బీసీసీఐ ఈ విషయాన్ని ఐసీసీకి తీసుకువెళ్తుందని అన్నారు.

సమాచారం ప్రకారం, బీసీసీఐ హెచ్చరికకు సమాధానంగా నఖ్వీ ట్రోఫీని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, అయితే దీని కోసం ఒక ట్రోఫీ ప్రజెంటేషన్ వేడుకను నిర్వహించాలని కండీషన్ పెట్టాడు, అందులో ఆయన స్వయంగా భారత జట్టుకు ట్రోఫీని అందజేస్తారని తెలిపాడు. అయితే ఇప్పుడు బీసీసీఐ ఈ డిమాండ్‌ను తిరస్కరించింది. ప్రస్తుతం ఆసియా కప్ ట్రోఫీ దుబాయ్‌లోని ఆసియా క్రికెట్ కౌన్సిల్ కార్యాలయంలో ఉంచారు.



Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.